సూర్యాపేట కోర్టు చౌరస్తాలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు.. పట్టణ ఇన్ స్పెక్టర్ వెంకట్

విశ్వంభర, సూర్యాపేట: సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తాలో సూర్యాపేట టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణలో సిబ్బంది ఈ తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా వాహన చోదకుల లైసెన్సులు, వాహనాల పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నంబర్ ప్లేట్లు సరిగ్గా లేని, ద్విచక్ర వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న, హెల్మెట్ ధరించని వారిపై కేసులు నమోదు చేశారు. పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలను కాపాడడానికే ఈ నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బి ఆర్ ఎస్ ధర్నా

విశ్వంభర, చంద్రాయణగుట్ట : శుక్రవారం ఇంద్ర పార్క్ వద్ద పేపర్ లీకేజీలకు వ్యతిరేకంగా బి ఆర్ ఎస్పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ బి ఆర్ ఎస్నాయకుడు ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ, కేంద్ర విద్యా శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి, దేశంలో జరుగుతున్న నీట్ పేపర్ లీకేజీలకుసంబందించిన వారి పై ఫాస్ట్ ట్రాక్ బెంచ్ ను ఏర్పాటుచేసి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల కష్టాన్ని వృధా చేసిన విద్యా శాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలి. భవిష్యత్తులో ఎలాంటి అవకతవకలు జరగకుండా పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాలి. యువత తమ గొంతు కనిపించిన మొదలుపెట్టిందని లాఠీలతో అణిచివేయాలని చూసిన న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదని ఆకుల శ్రీనివాస్ తెలిపారు. విద్యార్థి నాయకులు, విద్యార్థులు, న్యాయవాదులు, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేక నినాదాలు చేశారు.

సర్పంచుల చైతన్య సదస్సు కు తరలిరావాలి

విశ్వంభర, నెల్లికుదురు: జిల్లా కేంద్రం మానుకోటలోని కీర్తి గార్డెన్ లో ఈనెల 27న తెలంగాణ పంచాయతీ రాజ్ చాంబర్ ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా సర్పంచుల చైతన్య సదస్సుకు తరలిరావాలని నెల్లికుదురు మండలం శ్రీ రామగిరి సర్పంచి మాదరి ప్రశాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. సంబంధిత సదస్సుకుతెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు చింపుల సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాధపెల్లి సిద్ధార్థ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ రావు, పురుషోత్తం రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి మందిపల్లి వెంకట్,ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ గునుగంటి కమలాకర్ గౌడ్ వంటి ఎందరో అతిరథ మహారథులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.సదస్సులో సర్పంచుల వివిధ సమస్యలు, హక్కులు, స్థానిక సంస్థల బలోపేతం తదితర అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ బృహత్తర అవగాహన సదస్సుకు జిల్లాలోని ప్రతి గ్రామానికి చెందిన సర్పంచి తమ పనులను పక్కనపెట్టి హాజరుకావాలని ఆయన కోరారు.

విద్యార్థి-యువజన బంద్ విజయవంతం కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్

విశ్వంభర, హుస్నాబాద్: నీట్ పేపర్ లీకేజీ ఘటనకు నిరసనగా అఖిల భారత యువజన సమాఖ్య , బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో నిర్వహించిన విద్యార్థి--యువజన బంద్ విజయవంతమైందని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనగాం రాజ్‌కుమార్, బీఎస్పీ నాయకుడు వేల్పుల రాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నీట్ పేపర్ లీకేజీ కారణంగా దేశవ్యాప్తంగా విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని, కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని అన్నారు. ఈ వ్యవహారంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, వరుస పేపర్ లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని విమర్శించారు. పేపర్ లీకేజీలపై శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్న విద్యార్థులు, యువతపై పోలీసులు లాఠీచార్జి, భాష్పవాయు గోళాలు, వాటర్ కెనాన్లతో దాడులు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని పేర్కొన్నారు. ఘటనపై విచారణ జరిపి బాధ్యులైన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బంద్ కార్యక్రమంలో యువజన నాయకులు విష్ణువర్ధన్, రాజేష్, సాయికిరణ్, వరుణ్, సందేశ్, గణేష్, రవితేజ, అంజి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫోన్లు చూడం.. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించిన ఎమ్మెల్యే మురళి నాయక్

విశ్వంభర, నెల్లికుదురు : వార్షిక పరీక్షలు అయ్యేంతవరకు సెల్ ఫోన్లు చూడం బాగా చదువుకుంటామని నెల్లికుదురు మండలం ఆలేరు లోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులచే ఎమ్మెల్యే డా. భూక్య మురళి నాయక్ ప్రతిజ్ఞ చేయించారు. ఎమ్మెల్యే శుక్రవారం పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు.తరగతి గదులకు వెళ్లి బాలబాలికల తో ముచ్చటిస్తూ విద్య నైపుణ్యాలను అడిగి తెలుసుకున్నారు.ఈ క్రమంలోనే ఏకాగ్రత కు భంగం కలిగి చదువుపై ఆసక్తి తగ్గుతుందని చెప్పారు. ఈ మేరకు ప్రతిజ్ఞ చేయించారు.వంటశాలను సందర్శించి మధ్యాహ్నం భోజనం తయారీ ని పరిశీలించారు. మెనూ ప్రకారం వంటలను నాణ్యతతో తయారు చేసి వేడి వేడి ఆహార పదార్థాలను విద్యార్థులకు అందించాలని వంట ఏజెన్సీలకు సూచించారు.ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మిస్తున్న పాఠశాల ప్రహరీ గోడ పనులను పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలకు లోటు రానీయవద్దని సూచించారు. పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు.వంటశాలను సందర్శించి మధ్యాహ్న భోజన తయారీ ని పరిశీలించారు. మెనూ ప్రకారం వంటలను నాణ్యతతో తయారు చేసి వేడి వేడి ఆహార పదార్థాలను విద్యార్థులకు అందించాలని వంట ఏజెన్సీలకు సూచించారు.

మొక్కలు నాటిన ఎమ్మెల్యే..

పాఠశాలలో సర్పంచి నాయిని పద్మ సత్యపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటే ప్రోగ్రాం లో ఎమ్మెల్యే డా.మురళి నాయక పాల్గొని మొక్క నాటి కార్యక్రమం ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెట్లను రక్షించుకుంటేనే మానవ మనుగడ కొనసాగుతుందన్నారు. పాఠశాలల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో గ్రామాలలోని వీధులు,ఖాళీగా ఉన్న మైదానాల్లో ఇతర ప్రాంతాల్లో ఎక్కడికక్కడ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు.దీంతో స్వచ్ఛమైన గాలి అందుతూ మానవుల ఆరోగ్యం పది కాలాలపాటు బాగుంటుందన్నారు. మొక్కలు చెట్లుగా మారితేనే పర్యావరణం పెంపొంది వర్షాలు సమయానుకూలంగా కురిసి పాడి పంటలతో రాష్ట్రం సమృద్ధిగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సర్పంచి నాయిని పద్మ సత్యపాల్ రెడ్డి, ఉపసర్పంచి గన్న హరీష్ వార్డు సభ్యులు భాగ్యలక్ష్మి,అక్తర్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి ఓటు పరిరక్షణే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం: ఎమ్మెల్యే బాలు నాయక్

విశ్వంభర, డిండి: ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటే ప్రాణమని, అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటు హక్కును కోల్పోకుండా చూడటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని డిండి ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. డిండి మండల కేంద్రంలోని డిండి పట్టణం, చెర్కుపల్లి గ్రామాల పరిధిలోని బూత్‌లలో విధులు నిర్వహిస్తున్న బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు), బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్‌ఏలు), కాంగ్రెస్ పార్టీ నాయకులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, ఓటు అనేది కేవలం హక్కు మాత్రమే కాకుండా దేశ భవిష్యత్తును నిర్ణయించే రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయగలడని అన్నారు. ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి ఇంటిని సందర్శించి, ప్రతి ఓటరును పరిశీలించాలని సూచించారు. అర్హులైన వారి పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో నిర్ధారించడంతో పాటు, పొరపాటున తొలగిపోయిన పేర్లను గుర్తించి అవసరమైన దరఖాస్తులు పూర్తి చేయించి తిరిగి ఓటరు జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటు విలువను ఎన్నికల రోజున మాత్రమే గుర్తు చేసుకోవద్దని, ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి బూత్ పరిధిలోని ప్రతి కుటుంబాన్ని కలుసుకుని, అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి మిస్ కాకుండా చూడాలని సూచించారు. మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి వివరాలను నిబంధనల ప్రకారం నమోదు చేసి, ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొందించేందుకు సహకరించాలని కోరారు.

ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జిని ఖండిస్తూ గౌలిపురలో కాంగ్రెస్ నిరసన

విశ్వంభర, గౌలిపుర: ఏఐసీసీ పిలుపు మేరకు ఇటీవల ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జి, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ యాకుత్‌పుర నియోజకవర్గంలోని గౌలిపుర డివిజన్‌లో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. గౌలిపుర డివిజన్ అధ్యక్షుడు కార్తీక్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా విమర్శించారు. విద్యార్థులపై లాఠీచార్జి చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా విద్యార్థులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కోరారు. నీట్ పేపర్ లీక్ ఘటనలో బాధ్యులపై ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి, కఠిన చర్యలు తీసుకుని శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో యాకుత్‌పుర ఇన్‌చార్జి కే. రవిరాజ్, టీపీసీసీ కార్యదర్శి మామిడి కృష్ణకుమార్, డీసీసీ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, మాజీ గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడు రాజు యాదవ్, యాకుత్‌పుర ఏ-బ్లాక్ అధ్యక్షుడు మామిడాల శ్రీనివాస్, డీసీసీ ప్రధాన కార్యదర్శులు శశి యాదవ్, నలిని గౌడ్, డీసీసీ కార్యదర్శులు దల్లు శివ, కిరణ్, టీపీసీసీ ప్రోటోకాల్ కార్యదర్శి అల్లం రాకేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు కుమార్‌తో పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని రాహుల్ గాంధీకి, విద్యార్థులకు సంఘీభావం తెలిపారు.

హుస్నాబాద్‌లో ఘనంగా జేఎస్ఆర్ జన్మదిన వేడుకలు

విద్యార్థులకు పుస్తకాలు, పెన్నుల పంపిణీ

విశ్వంభర, హుస్నాబాద్: బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి (జేఎస్ఆర్) జన్మదిన వేడుకలు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో పట్టణ బిజెపి నాయకులు, జె ఎస్ ఆర్ అభిమానులు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి,అనంతరం కేబీ కాలని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ.. జేఎస్ఆర్ గత నాలుగేళ్లుగా నియోజకవర్గంలో ఆపదలో ఉన్న పేదలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. ప్రతి వేసవిలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి, కూల్ ఫ్రీజ్‌ల ద్వారా బాటసారుల దాహార్తి తీర్చడమే కాకుండా, నిరుపేద కుటుంబాలకు వివిధ రూపాల్లో ఆర్థిక సాయం అందిస్తున్నారని తెలిపారు. పేద ప్రజలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న జేఎస్ఆర్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ఉపాధ్యక్షురాలు కాదాసు దీపిక, ప్రధాన కార్యదర్శి పోలోజు రాజేందర్ చారి, కార్యదర్శులు వడ్డెపల్లె లక్ష్మయ్య, బొప్పిశెట్టి సాయిరామ్, అకోజు అరుణ్ కుమార్, శక్తికేంద్ర ఇంచార్జి నారోజు నరేష్, సీనియర్ నాయకులు పూదరి కిష్టయ్య, వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్, పోలోజు రవీందర్, కాదాసు నర్సయ్య, లకావత్ శారద, ఆశాడపు శ్రీనివాస్, నల్ల మహేందర్ రెడ్డి, నాయకులు బోనగిరి రాజేష్, గౌరవేని తిరుపతి, వొద్ధిరాల అశోక్, న్యాలం సందీప్, రామకృష్ణ, వేణుగోపాల్, నేరెల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, ఎమ్మార్వో హనుమంతు శ్రీనివాస్ గౌడ్, ఆర్ఐ నరసింహ, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, యువజన కాంగ్రెస్ నాయకులు, బీఎల్‌వోలు, బీఎల్‌ఏలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కెటిఆర్ జన్మదినం సందర్భంగా వృద్ధులకు అన్నదానం

విశ్వంభర, జనగామ : నేడు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ జన్మదినం సందర్భంగా దేవరుప్పుల మండలం,సీతారాంపురం గ్రామంలోని అనాధవృద్ధ శరణాలయంలో దేవరుప్పుల మండల, గ్రామ బిఆర్ఎస్ నాయకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు పాల్గొని వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్,మాజీ ఎంపీపీలు బస్వ సావిత్రి మల్లేష్,కొల్లూరి సోమన్న, సుందర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏల సుందర్,జిల్లా,మండల,గ్రామ బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

కేశవపూర్ లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు

విశ్వంభర, హుస్నాబాద్ : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం కేశవపూర్ గ్రామంలో వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబల కుండా అన్ని వీధులలో మురికి కాల్వల శుభ్రం చేసి బ్లీచింగ్పౌదర్ చల్లించినట్లు సర్పంచ్ బోనగిరి మమత తిరుపతి తెలిపారు , అలాగే ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు.

నీట్ లీకేజీ, విద్యార్థులపై లాఠీచార్జిని ఖండించిన బిఆర్ఎస్, బీఎస్పీ నాయకులు..

విశ్వంభర, హుస్నాబాద్: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్, బీఎస్పీ నాయకుల ఆధ్వర్యంలో నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా శుక్రవారం ధర్నా నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నీట్ -2026 పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జి చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని విమర్శించారు. లాఠీచార్జికి బాధ్యులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని, గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, మృతి చెందిన వారి కుటుంబాలకు తగిన ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఐలేని మల్లికార్జున్ రెడ్డి, చిత్తారి శ్రీనివాస్, మేకల వికాస్ యాదవ్, రవీందర్ రెడ్డి, గుగులోత్ తిరుపతి, బీఎస్పీ నాయకులు వేల్పుల రాజు, మారేపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి: పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

విశ్వంభర, పరిగి: పటాన్‌చెరువులోని టీఆర్ఆర్ ఆసుపత్రిలో ఉచితంగా చికిత్స పొందుతున్న దోమ మండల పరిధిలోని లింగన్‌పల్లి గ్రామానికి చెందిన జంబూల రేణుకను పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పరామర్శించారు.ఆమె ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని, అవసరమైన మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అలాగే రేణుక కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ..పరిగి నియోజకవర్గ ప్రజలందరికీ పటాన్‌చెరువులోని టీఆర్ఆర్ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు.ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకుని అవసరమైన చికిత్స పొందాలని సూచించారు. ప్రతి పేద కుటుంబానికి మెరుగైన వైద్యం అందించడమే తమ లక్ష్యమని, ప్రజల ఆరోగ్యం విషయంలో ఎల్లప్పుడూ అండగా ఉంటామని పేర్కొన్నారు.

జాతీయ రహదారిపై రాత్రి వేళల్లో గస్తీ ముమ్మరం సూర్యాపేట డిఎస్పీ ప్రసన్న కుమార్



విశ్వంభర,సూర్యాపేట: జాతీయ రహదారి పై ప్రమాదాల నివారణకు, రాత్రి వేళల్లో భద్రతను మరింత బలోపేతం చేయడానికి సూర్యాపేట డిఎస్పీ ప్రసన్న కుమార్ శుక్రవారం సూర్యాపేట పట్టణంలో ఎఫ్.సి.ఐ గోదాం జంక్షన్ వద్ద బ్లాక్ స్పాట్ పరిశీలించారు . అనంతరం డిఎస్పీ కార్యాలయం నందు ట్రాఫిక్ ఎస్ఐ యాదవెందర్, నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులు, హైవే పెట్రోలింగ్ సిబ్బంది మరియు సూర్యాపేట టౌన్ పోలీసులతో కలిసి ఒక ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, హైవేలపై రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత తీవ్రతరం చేయాలని ఆదేశించారు. వాహనదారులు తమ వాహనాలను రహదారి పక్కన (రోడ్డు మార్జిన్లలో) నిలపకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు పక్కన అడ్డదిడ్డంగా పార్కింగ్ చేసే వాహనాల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున, అలాంటి వారిపై తక్షణమే చలాన్లు విధించడానికి ఒక ప్రత్యేక వాట్సాప్/కమ్యూనికేషన్ గ్రూప్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు పక్కన వాహనాలను ఆపకుండా నిరంతరం నిఘా ఉంచాలన్నారు. సమావేశం అనంతరం డిఎస్పీ సూర్యాపేట హైవే పరిధిలోని పలు ప్రమాదకర ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) స్వయంగా పరిశీలించారు. రోడ్డు పక్కన ప్రమాదకరంగా మారిన కొన్ని గుంతలను ఆయన గుర్తించారు. వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని, ఆ గుంతలను ఈరోజు లోపే (24 గంటల్లోగా) పూడ్చివేసి, సమస్యను పరిష్కరించాలని జాతీయ రహదారి అధికారులను డిఎస్పీ గారు ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట టౌన్ పోలీస్ సిబ్బంది, హైవే అథారిటీ ప్రతినిధులు మరియు హైవే పెట్రోలింగ్ బృందం సభ్యులు పాల్గొన్నారు.